# సంతాననిరోధము.

మా॰ దొంగ అబద్ధము ఉన్నాడే—వాడు అదోకరకం మనిషి. దొంగ అబద్ధం అంటె ఏమిటో అనుకోకండి, వాళ్ళ యింటిపేరు దొంగ వారు, వాడిపేరు అబద్ధం వాడు నేను ఒకే అంటే ఒకే అనుకుంటాం ఈ అబద్ధం ఇప్పటి కాలపు మనిషి కాడు, పూర్వకాలపు మనిషి కాడు. వాడికి నాకు చిన్నప్పటినుంచి స్నేహం —అయినప్పటికి ఏం కారణంచేతోగాని అయిదేళ్ళవరకు కలుసుకోలేదు లెండి. హటాత్తుగా ఒకరోజున వాడు నేను కలుసుకున్నాం. నన్ను పట్టుకొని వదిలాడుగాడు. కొంతసేపు మా చిన్ననాటి కబుర్లు చెప్పుకున్నాం. మాటలధోరణిలో నీకు యెంతమంది పిల్లలు అని అడిగాను. అంటె కొంచెం వెర్రిమొఖం వేశాడు. పోనిద్దు అన్నాడు. అలాకాదు చెప్పమన్నాను. మొఖం వాలేసి పదిమంది అన్నాడు. ఏంరా! అలా విచారిస్తూ చెపుతావు అని అడిగాను. ఆగొడవ యిప్పుడెందుకు? దిక్కుమాలిన పిల్లలతోటి చస్తున్నాను. ఇంక పరవాలేదులే నేను బర్తుకన్ట్రోలు చేస్తున్నాను అన్నాడు. మొదట బర్తు కన్ట్రోలు అంటే ఏమిటో తెలిసిందిగాదు. అంటె ఏమిటి అన్నాను. సంతాననిరోధం అన్నమాట. యిక ముందు పిల్లలు పుట్టకుండా చేస్తున్నాను. అని జబాబు చెప్పాడు. ఓరి వెర్రి అబద్ధం అనుకున్నాను. యెంత తెలివితక్కువవాడవురా బాబు అన్నాను. ఏం అలా అంటావు? అన్నాడు కొంచెం కోపంతో— అని నా పెళ్లాము ఇప్పటికి ముసలిదానిలాగ డొక్కయిపోయింది ఇప్పటికే ఒక్కొక్కడికి ఒక యెకరమయినా రాదు నా ఆస్తి పంచితే. యెందుకు యీ బాధలన్ని అని బర్తు కన్ట్రోలు చేసేస్తున్నాను అన్నాడు.

ఈ పోయికాలం నీకు పుట్టిందా లేకపోతే నాయనా! యెవరయినా చెప్పారా? అనుకున్నాను. ఎవరిచ్చారురా? యీసలహా అని నిమ్మళముగా అడిగాను. ఆ! ఒకళ్ళు చెప్పాలా యేమిటి? అమెరికాలో చెయ్యడం లేదా?— ఇంగ్లండులో చెయ్యడం లేదా—అన్నాడు. ఓరి దురంధరచక్రవర్తి! ఆదేశంలో స్త్రీలు వందమాట్లు విడాకులిచ్చుకొని వందమాట్లు పెళ్లాడుతారు. ఇక్కడ ఆపప్పుడికదు — అందుచేత వాళ్లు వాళ్ళ యవ్వనం చెడకుండా—వాళ్ళ విడాకులకు అనవసరంగా మాతృప్రేమ అనేది అడ్డురాకుండా వుండడానికి అలా చేస్తె నీకు యెందుకు యీగొడవ—పిల్లలు లేనివాళ్ళు పిల్లలు లేరు బాబోయి యని యేడుస్తుంటే నీకేం యిలాంటి బుద్ధులు పుడుతున్నాయి? అంత నీకు పిల్లలు యెక్కువయిపోతే యెవరికయినా యిచ్చెయ్యి పెంచుకుంటారు. దీనివల్ల పదిమంది సంతోషిస్తారు అంతగా యిష్టము లేకపోతే—నువ్వ యింకా పుట్టించగలిగితే—అమ్మేయి అన్నాను. పాపము కన్న కడుపుగాదండి —కొంచెము కోపము వచ్చింది. నాయనా! భగవంతుడి సృష్టికి అడ్డు పెడతానంటావేం? ఉవ్వూహ నీకంటె బుద్ధిహీనములయిన జంతువులలోన యినా లేదు యీబుద్ధి. భగవంతుడు చూశావా ఆ చెట్టుకి యెన్ని పువ్వులు పెట్టాడో. అని యొకతురాయి చెట్టు చూపించాడు నాయనా! ఆపువ్వు లుంటేనే ఆచెట్టుకి అందం. అలాగే ఎంతమంది పిల్లలుంటె అంత అందంగా వుంటుంది గృహలక్ష్మి అన్నాను. పోమ అన్ని యిలాగే చెపుతావు. అందుకే మనదేశంలో లక్షలకొద్ది జనం 264డి లేకుండా వున్నారు.—వాళ్ళమాట యేం చెపు

తావు ? అన్నాడు. నాకు నవ్వొచ్చింది. ఓరి పిచ్చివాడు—భగవంతుడు ముందు భూమిమీద ఆహారాన్ని సృష్టించి తరువాత నిన్ను నన్ను పుట్టించాడు. యీ సృష్టిలో నువ్వన్న బర్తుకన్ట్రోలు వుందే అది స్త్రీకి సహజంగానే పెట్టాడు భగవంతుడు. కొంతకాలము అయిపోతే నీతరంగాదు పిల్లల్ని పుట్టించడానికి. అంతేగాని పిల్లలు పుడితే కొంప మునిగిపోతుందా ? అన్నాను. ఆరోగ్యం చెడిపోతుంది అని గొణుగుకొన్నాడు ఆరోగ్యము నువ్వు కాపాడితే పదిమంది పిల్లలు కాదు యిరవయిమంది పుట్టినా ఆరోగ్యము చెడదు. యిలాంటివి నిర్భాగ్యదామోదరచక్రవర్తిలాగ మాట్లాడకు. ఎల్లకాలం అందము అలా వుండిపోతుందా ? భగవంతుడి సృష్టికే మార్పుంది. నువ్వు చిన్నప్పుడు యెర్రిగా బుర్రిగా వుండేవాడవు. ఇప్పుడు చూడు యెలా వున్నావో ? కోరమీసాలు, గడ్డము నువ్వు యిస్పేటు జాకీలాగ. అందుచేత యిలాంటి వెర్రిమొర్రి ఆలోచనలు చెయ్యకు. ఇతరదేశాలలో పిల్లలను కని యుద్ధరంగానికి ఇచ్చేస్తున్నారు అలాంటి అవసరము వచ్చినప్పుడు నువ్వు కావాలంటె పదిమందిని ఒక్కమాటు పుట్టించగలవా ? చెప్పు. నువ్వు అలా చెయ్యగలిగితే లాభసాటిబేరము చెబుతా. 10 ఏళ్ళు టయిమిస్తాను. 20 మంది పిల్లలను నాయిష్టం వచ్చినపుడు కని ఇస్తే ఒక్కొక్క పిల్లకి రు 1000 లు ఇస్తాను. వదలెయ్యకు ఇలాంటి బేరము అన్నాను—మన ఇష్టమా యేమిటి పుట్టించడానికి మన ఇష్టము వచ్చినప్పుడు—అన్నాడు వెర్రితక్రి ! చెరపడానికి చేటపెయ్యచాలన్నాడు ఒకడు. అలాగ వుంది. పుట్టించడము చేతకానివాడవు పుట్టకుండా చేస్తానంటే యెలాగ వుందో నువ్వు ఆలోచించుకో. అన్నాను. ఇలాంటి శ్రీరంగనీతులు చెప్పబట్టి ఇలా అయింది దేశం నువ్వేచూడ్డుగాని ముందు ఇంకా జనవృద్ధి అవుతే అన్నాడు. అది కాదు బాబు ! మన దేశములో యెన్ని యెకరముల భూమి సేద్యము కానిది వుందో తెలుసునా ? అది అంతా దున్నుకుంటె మనదేశములో తిండి లేనివాడు వుండడు. ప్రతివాడు వుద్యోగమే చెయ్యాలి, ప్రతివాడు కలక్టరు వుద్యోగమే చెయ్యాలి అంటె యెలాగ చెప్పు. భగవంతుడిచ్చిన జ్ఞానాన్ని సరిగా వుపయోగించుకుంటె నీకే తెలుస్తుంది సర్వం. ఇకముందు నీలాటివాళ్ళు బాధ పడక్కరలేదులే. ముందు స్త్రీలకి పురుషులక్కరలేదుట. అప్పు డేంచేస్తావో చూస్తాను. గాజుగొట్టాలతో పిల్లల్ని పుట్టిస్తున్నారుట. చూడు మనకి చిప్ప చేతికొచ్చిందన్నమాటే. ఒక చీపురుకట్ట, ఇత్తడిసిబ్బి. చేంతాడు, అలుగుడ్డ, మొదలయినవి జాగ్రతచెయ్యి—నువ్వు బాగా ఆలోచించుకో బాబు ! భగవంతుడు నీబుద్ధికి యెలా తోపిస్తే అలా చెయ్యి. ఏం అనకోకేం ఇలా అన్నానని. మనం బాల్యస్నేహితులం గనక ఇలా చెప్పాను విశదంగా—అన్నాను. అవునులే కొంచెము ఆలోచించవలసిన విషయమే అని నిమ్మళంగా జారిపోయాడు

సాయంకాలం 5 గంటలయింది. షికారు వెడదామని రోడ్డుమీదకి వచ్చేటప్పటికి నా స్నేహితుడు అబద్ధం కనబడ్డాడు. వాడు నేను కలుసుకొని రమారమి రెండేళ్లయింది. అప్పటికి యిప్పటికి వాడిమొహంలో చాల తేడా కనిపిస్తోంది. దూరాన్నించి చూచేటప్పడికి యిదివరకున్న ధైర్యగాంభీర్యాలు కోల్పోయినట్టు కనుపించాడు. నన్ను చూచేటప్పడికి కొంచెం బుర్ర వంచాడు. అది చూసి యేదో వింత వుంది

265

అనుకున్నాను. ఏంరోయి! అబద్ధం! మనం కలుసుకొని చాలకాలం అయింది సుమా! అన్నాను. అవును మన పరిస్థితులు మారాయి, యీమధ్య యిలా రావడం లేదు అన్నాడు. పిల్లా జెల్లా అంతా కులాసాగా వున్నారా? అని అడిగాను. నేను యిలా అడిగేటప్పటికి, తెల్లబోయాడు. ముఖంలో యేకోశాన్ని రక్తపుచుక్కయినా లేదు. పాపం రెండు మూడు నిముసముల వరకు నోటివెంట మాట రాలేదు. అది చూచి నిశ్చేష్టుడ నయిపోయాను. ఏదో కొంత నష్టపోయినవాడిలాగ కనుపించాడు. ఇక ముందు దాన్ని భర్తీ చేసుకోవడం చాల కష్టం సుమా అన్నట్టు అతనికళ్ళనుంచి అశ్రుకణములు జలజల రాలాయి. కళ్లు ఎఱ్ఱబడ్డాయి. నేను యింక అతని ముఖంవైపు చూడలేకపోయాను. ఏంరా! బాబు! అబద్ధం! మాట్లాడవేం? అంతా కులాసాగా వున్నారుకద? అని అడిగాను. నిమ్మళంగా గొంతుక సవరించుకున్నాడు. నాకు శాస్తి బాగా అయింది అన్నాడు. నాకు ఆమాట వినేటప్పటికి కాళ్లలోంచి దడపుట్టింది. ఏం! ఏమిటి! అది అన్నాను. ఇంకేం చెప్పను, పిల్లలందరిని నాపొట్ట పెట్టుకున్నాను, అమ్మవారొచ్చింది. అని విచారించడం మొదలుపెట్టాడు.

వాడినిచూసేటప్పటికి నాకు జాలేసింది. చూశావురా! బాబు! భగవన్మాయ యెలావుందో రెండేళ్లక్రితం మనం కలుసుకున్నప్పుడు, పిల్లలు యెక్కువయిపోయారు సంతాననిరోధం చేస్తాను-అన్నావు. ఇప్పుడు అసలుకే మోసం వచ్చింది ఇప్పుడు నీకు యింకొక వందమంది పుట్టినా చివరకు నిల్చినవాళ్ళే లెక్క. ఈజీవితాలు క్షణభంగురాలు సుమా! ఇప్పుడు నీగృహలక్ష్మి యేమంటుంది. సంతానం కావాలంటుందా? లేక అందం పోతుంది అంటుందా? అన్నాను. మాట్లాడ లేదు పాపం. తెల్లపోయాడు. నన్ను క్షమించు, నేను చేసింది పొరపాటే సుమా! అన్నట్లు నన్ను గట్టిగా కౌగలించుకొన్నాడు వాడిని చూసేటప్పటికి నాకంటివెంట నీళ్ళొచ్చాయి. అప్పుడు నువ్వు ప్రపంచంలో జనాభా యెక్కువైపోతోంది అన్నావు. చూశావా? మొన్నటి బీహారు భూకంపం వచ్చినప్పుడు కొంతమంది నాశనమైపోయారు. కొందరు క్వెట్టాభూకంపంలో మాయమైపోయారు. ఇది అంతా భగవన్మాయ. ఇటువంటి అసందర్భాలే సంప్రాప్తిస్తాయి. వెర్రాడా! పుట్టినవాళ్ళు తా బ్రతికి వుంటారా? ఎప్పుడూ ఇలాంటి దురభిప్రాయాలు పొందకు. జర్మనీలో హిట్లరు యెక్కువమందిని కన్నవాళ్ళకు బహుమతు లిస్తున్నాడు ఇంగ్లండులోకూడ నానాటికి జనాభా తగ్గిపోతూంది అని కనిపెట్టారు. జనాభా వృద్ధి అయ్యే మార్గాలాలోచించుచున్నారు. ఈ సంతాన నిరోధాన్ని ఎదుర్కొనడానికి సభల నేర్పాటు చెయ్యమంటున్నారు. మతగురువులు కూడ దీనికి చేయూతలిస్తున్నారు. క్రొత్తదంపతులకు దీనినిగురించి బాగా బోధించమంటున్నారు ఒక్కొక్కళ్ళు అధమపక్షము 5 గురికి తక్కువ కాకుండా కనాలంటున్నారు. ఇలాంటి పరిస్థితులలో మనకెందుకు యీ దిక్కుమాలిన సంతాన నిరోధం? నేను చెప్పేది బాగా విను. నువ్వు పుట్టించే పిల్లలకి, నువ్వు సంపూర్ణాయుర్దాయము పొయ్యగలిగితే అప్పుడు చెయ్యి సంతాననిరోధం. ఇప్పుడున్న జనాభా ఇలా చావకుండా కాపాడకలిగే మహానుభావుడుంటె, అంతా సంపూర్ణంగా సంతాన నిరోధం చెయ్యొచ్చు. అసలు పిల్లలమాటే తలపెట్టక్కరలేదు. బాబు!

అబద్ధం! నీకు ఒక నమస్కారము చేస్తాను. ఈ సంతాననిరోధాన్ని తేళ్ళకు, జెర్రెలకు, పాములకు, బోధించుదు. ప్రజ లంతా సుఖిస్తాను. మహాబాధ పడుతున్నాం చంపలేక. అన్నాను. ఈసొదంతా వినేటప్పటికి కొంత మారేడు మా అబద్ధం. అప్పుడే చీకటి పడింది. రేపు మళ్ళీ కలుసుకుందాం అన్నాడు. ఇక కలలో నయినా సంతాననిరోధంమాట తలపెట్టనని వాగ్దానం చేసి మరీ వెళ్లాడు

వద్దిపర్తి ప్రభాకరరావు.

# నా బహిరంగలేఖకు సమాధానమునకు తుది ప్రత్యుత్తరము.

రమ్యగుణగేయ శ్రీ చినరఘుపతిరాయా!

మేడిపండులా ప్రేమపూర్వకమైన మీ సమాధానం చూసి ధన్యుణ్ణయ్యేను. హతోస్మి! బసవరాజంటే ఎల్లాంటివాడో లోకానికి మీరు విప్పిచెప్పి నా శ్రమను తగ్గించాలని చూసేరు. కాని అవేం రాతలండీ? పిచ్చివాడిలా మొదటి నుంచి చివరవరకూ అసత్యప్రలాపాలే? మీరన్నట్లుగా నేను "లోకవృత్తము విశేషంగా నెఱిగినవాడను" కాను. మీరింత గమ్మత్తుగా యిన్ని అబద్ధాలు ఆడగలరనేనా వూహించుకోలేకపోయేను!

"దండయాత్రలుగొట్టుచు చదువుకొనుచున్న విద్యార్థి" అన్నారు నన్ను గోరీ, గజినీ, బ్రూసు, అలెగ్జాండర్ మొదలగు చారిత్రకవీరులతో సరిసమానమయిన మహిమ నార్జించిన యో పురుషవరేణ్యా! దండయాత్రలు కొట్టకుండా చదువుకునేవా రుంటారని మీకు తెలియదూ! మీ విద్యార్థిదశా, మీ బహిరంగజీవితములోని ఘట్టాలూ, చటుక్కున జ్ఞాపకము వచ్చి అందరూ మీలాగే వుంటారనుకున్నారా? స్కూలుఫైనలుపరీక్షలో విజయము పొందటానికి మీరు యెన్ని దం..... కాదు యెన్ని ప్రయత్నాలు చేసేరు? అయినా మీకు ముక్తి కలిగిందా? (నేను సీరియసుగా అడుగుతున్నా, చెప్పండి.)

"సైకాలజీ యన నేమో తెలియ"దన్నారు నాకు. అవును పాపము; మీరు చదివి ప్యాసు కాలేకపోయిన పెద్దతరగతి స్కూలు ఫైనలు క్లాసులో సైకాలజీ చెప్పరే? వేదాంతము అభిమానవిషయముగా తీసికొని బి. యే. సీనియరు క్లాసులో చదువుచున్న నాకు సైకాలజీ నేర్పటం లేదని, నా శ్రేయోభిలాషులైన మీరు, విశ్వవిద్యాలయమువారితో యెందుకు పోట్లాడకూడదూ?

"కొంచెము భంగపాటు చెందిన ప్రియుడు" అన్నారు నన్ను. అంటే ఇంక మీ చరిత్ర లోకానికి ఇంకా బాగా వెల్లడి కావాలన్నమాట. అవునా? మీ చరిత్రలో సంభవించిన చాలా వాటిల్లో యొకటైన దీనిని పొరపాటున నాకంట కట్టేరేం?

"మైదానకర్తయైన గుడిపాటి వెంకటచలంగారి ప్రియశిష్యు"డన్నారు నన్ను. కొందరి వ్రాతలు వెంకటచలంగారు రచించే వ్రాతల ఫక్కీ; కానిచేతలు సాధారణములు. మఱికొందరి వ్రాతలు సాధారణములు; కానిచేతలు వెంకటచలంగారు చిత్రించే పాత్రల చేతలకంటె దారుణములు!

"హిందూ పతివ్రతల స్థితి నే [illegible]ల్లన్నదో చూడుడు అని తన యనుకూలాభిప్రాయమును